# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ | సంపుటి:13 | సంచిక:216 | గురువారం | జనవరి 02, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




లోపలి పేజీలో

నూతన సంవత్సరంలో రాష్ట్రం స్వర్ణాంధ్ర కానుంది!





## దావోస్ సదస్సుకు హాజరుకానున్న సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

-దావోస్ లో జనవరి 20 నుంచి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు

-ఈ నెల 19న దావోస్ బయల్దేరనున్న చంద్రబాబు బృందం

-'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో దావోస్ లో ఏపీ బృందం ప్రదర్శన

2

# 2024 చరిత్ర తిరగరాసింది

# అందరికీ భవిష్యత్‌పై భరోసా వచ్చింది

-ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్టి

- అమరావతి నగరం భవిష్యత్తులో అభివృద్ధి చెందే నగరమని సీఎం చంద్రబాబు వెల్లడి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగించి 2024 ఏడాది చరిత్ర తిరగరాసిందని సీఎం చంద్రబాబు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు వచ్చిన సీఎం మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. జగన్ పాలనలో గత ఐదేళ్లు మీడియా కూడా ఇబ్బందులు పడిందని గుర్తు చేశారు.గత 6 నెలలుగా అందరికీ భవిష్యత్‌పై ఒక భరోసా వచ్చిందని అన్నారు. అధికారులను కూడా గత బురదలో తోసేశారని అన్నారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పని చేశారని విమర్శించారు. అమరావతి నగరం భవిష్యత్తులో అభివృద్ధి చెందే నగరమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు తెలుగుదేశం శ్రేణులు భారీగా తరలివచ్చారు.నాయకులు చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు సీఎంని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఈ ఏడాది అన్నింటా శుభం జరగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను ఆయన బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలను అందించారు.తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్న భారతీయులందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో

## రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల

-నూతన సంవత్సరంలో సీఎం చంద్రబాబు తొలి సంతకం

-1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


నూతన సంవత్సరం తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు లబ్ది చేకూర్చేలా సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. దీంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల కానున్నాయి. గత ఏడాది అధికారం చేపట్టిన దగ్గర నుంచి డిసెంబర్ 31 వరకు రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పేదవర్గాలకు ఇచ్చారు. 7,523 మందికి లబ్ది కలిగింది.

మిగతా 2లో



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ:నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. “హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి” అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.




## రేషన్ బియ్య మాయం కేసు.. విచారణకు పేర్ని నాని భార్య

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధ బుధవారం విచారణకు హాజరయ్యారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. దీంతో విచారణకు కావాలని పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. తన న్యాయవాదులతో కలిసి మచిలీపట్నం తాలూకా పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఆమె ఎ1గా, మేనేజర్ మానస్ తేజ్‌ను ఎ2గా చేర్చారు.

## డిప్యూటీ సీఎంగా ఏం చేశానంటే.. అభివృద్ధి కార్యక్రమాల సమాహారం !




-సమగ్ర అభివృద్ధి నివేదిక-2024 పేరిట రిపోర్టు విడుదల

-రాష్ట్రానికి తానేం చేశాననే వివరాలను షేర్ చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు పూర్తయింది. సీఎంగా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ భాధ్యతలు చేపట్టారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రజలకు అందించేందుకు వీరిద్దరూ తీవ్రంగా కృషిచేస్తున్నారు. అయితే న్యూ ఇయర్ సందర్భంగా డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వివరించారు.ప్రగతి – పారదర్శకత – సుస్థిరత – జవాబుదారీతనం నాలుగు స్తంభాలుగా ప్రజలు ఎన్నుకున్న మంచి ప్రభుత్వంలో పిఠాపురం ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖా మంత్రిగా పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గత ఆరున్నర నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల సమాహారం అంటూ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

మిగతా 2లో



## రైతన్నలకు కేంద్రం వరాలు.. ఎరువుల ధరలు భారీగా తగ్గింపు

-డీఏపీ బస్తా రూ.1350 కే

-నాలుగు కోట్ల మంది అన్నదాతలకు లబ్ధి

-రైతు సాయాన్ని రూ.6 వేల నుంచి పదివేలకు పెంపు

-పంటల బీమాకు కేంద్రం ప్రిమియం

న్యూ ఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ 2025 సంవత్సరంలో తొలిసారి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని నిర్ణయించింది. డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50కిలోల డీఏపీ బస్తా రూ.1350కే లభ్యం కానుంది.

మిగతా 2లో



## అదానీ సంస్థతో విద్యుత్ ఒప్పందం రద్దు

2

## కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే కోరికతో గట్టిగా పని చేస్తున్నాం : కేటీఆర్

2

## ఈ ఏడాది ఉప ఎన్నికలు ఖాయం: కేటీఆర్



ప్రజాభూమి

## శ్రీకాకుళం జిల్లా పలాసలో తొలి సూర్యోదయం దృశ్యాలు

ప్రజాభూమి పలాస:

నూతన సంవత్సరం 2025 స్వాగతం పలుకుతూ బుధవారం సూర్యుడు ఉదయించాడు ఉదయం మంచు కురుస్తున్న సమయంలో సూర్య కిరణాలు కోనేరు నీటి బిందువులపై పడుతూ సూర్యుడు తిరిగి ప్రతిమించే సన్నివేశాలు దర్శనమిస్తున్నాయి దీన్ని చూసేందుకు పలువురు ఆసక్తి చూపారు దృశ్యాలను పలువురు మొబైల్ ఫోన్లో బంధిస్తున్నారు కురుస్తున్న మంచుతో



ఎత్తైన ప్రాంతాలన్నీ అందంగా ఆకర్షణీయంగా దర్శనమిస్తున్నాయి

## ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి



కొత్త ఏడాది రోజున దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. చిన్న పిల్లల్లోనూ మంచి స్ఫూర్తి కనిపిస్తోందని చెప్పారు. ఈ సంవత్సరం కార్యక్రమాలన్నీ విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు. మరోవైపు న్యూ ఇయర్ సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చి జగన్మాతను దర్శించుకుంటున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఈ ఏడాది తెలుగు ప్రజలందరికీ విజయాలే చేకూరుతాయని, భవిష్యత్తు అంతా బంగారు బాటేనని చెప్పారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు హోంమంత్రి వంగలపూడి అనిత, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, మాజీ ఈఓ కేఎస్ రామారావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నేప్రసాద్, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, ఇతర టీడీపీ నేతలు, అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది ఉన్నారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు దుర్గగుడి నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో సీఎం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల

మొదటిపేజీ తరువాయి

బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ కోసం విడుదల చేసిన నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది. 9,123 మంది మొత్తంమ్మీద ప్రయోజనం పొందినట్లయ్యింది.

## డిప్యూటీ సీఎంగా ఏం చేశానంటే..

మొదటిపేజీ తరువాయి

ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, ఆడపడుచులకు, మిత్రులకు, వ్యాపార వేత్తలకు, ఉద్యోగులకు, వివిధ రంగాల ప్రముఖులకు, కార్మిక, కర్షక వర్గాలకు నా రైతు సోదరులకు, భావితరం భవిష్యత్తు విద్యార్థులకు, పారిశుధ్య కార్మికులకు, ముఖ్యంగా నా పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నా హృదయపూర్వక నమస్కారాలు. ముందుగా మీ అందరి జీవితాలు సంతోషంతో నిండాలని, ఆరోగ్యంతో ఉండాలని, ఆర్థికంగా, వృత్తి, వ్యాపార రంగాలలో విజయం సాదించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీయే ప్రభుత్వం తరపున ఆకాంక్షిస్తున్నాను. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశ, దిశా మార్చే విధంగా అన్ని రంగాలలో ముందుకెళ్తూ, సంక్షేమాభివృద్ధి సాధించేందుకు ప్రధాని నరేంద్రమోడీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అహర్నిశలు కృషి చేస్తామని మాట ఇస్తున్నాము. అదే సందర్భంలో ప్రజలందరూ కూడా మీ మీ ప్రాథమిక భాధ్యతలు సక్రమంగా నిర్వహించి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రగా తీర్చి దిద్దడంలో ప్రధాని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ కలను సాకారం చేయడంలో భాగం కావాలని, తద్వారా దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలచి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించడంతో పాటుగా, పర్యాటకులను ఆకర్షించి టూరిజం అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిస్తున్నాను.

గత సంవత్సరం ఎన్నికల్లో ఎన్డీయే కూటమిపై మీరు చూపించిన ప్రేమ మరువలేనిది. గత సంవత్సరం దశాబ్ద పోరాటానికి ఫలితంగా మీరు చూపించిన ప్రేమ, ఎన్డీయే కూటమికి అందించిన చారిత్రాత్మక విజయం మరువలేనిది. అన్ని వర్గాలు ఏకమై ఒక్క గొంతుగా మారి రాష్ట్ర భవిష్యత్తు కొరకు, వ్యవస్థ ప్రక్షాళన కోసం పోలింగ్ బూత్ లకు తరలి వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన విధానం నా గుండెలకు హత్తుకుంది. పిఠాపురం ఎమ్మెల్యేగా పూజలు ఎన్నుకుంటే.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి. గ్రామీణ నీటి సరఫరా.. పర్యావరణ, అటవీ. సైన్స్ & టెక్నాలజీ శాఖల మంత్రిగా మీ ప్రేమ నాకు భాధ్యతలు తెచ్చి పెట్టింది. భాధ్యతలు చేపట్టిన నాటి నుండి త్రికరణ శుద్ధిగా నా కర్తవ్యాలు నిర్వహిస్తున్న సమయంలో ఎన్డీయే ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా గత ఆరున్నర నెలల కాలంలో జరిగిన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు, రాష్ట్ర భవిష్యత్తు కోసం తీసుకున్న పలు నిర్ణయాలు మీకు తెలియజేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా మీ ప్రేమ, మద్దతు ఇలాగే ఉండాలని కోరుకుంటూ.. మీ పవన్ కళ్యాణ్. అంటూ ట్వీట్ చేశారు.



## బియ్యం గింజ సైజులో వెల్కమ్ 2025 లోగో

ప్రజాభూమి పలాస:

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బియ్యం గింజ సైజులో వెల్కమ్ 2025 బంగారం లోగోను తయారు చేశారు పలాస కాశీబుగ్గ గాంధీనగర్ కుచెందిన ప్రముఖ సూక్ష్మశిలపి స్వర్ణ రత్న బ్రహ్మర్సి కొత్తపల్లి రమేష్ ఆచారి దీన్ని రూపొందించారు 30 మిల్లీగ్రాముల బంగారాన్ని ఉపయోగించి అర సెంటీమీటర్ ఎత్తు అర సెంటీమీటర్ వెడల్పుతో ఈ లోగోలు తయారు చేశారు.

## దావోస సదస్సుకు హాజరుకానున్న సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక వాణిజ్య సదస్సు నిర్వహిస్తుండడం తెలిసిందే. 2025లో జనవరి 20 నుంచి 24 వరకు దావోస్ సదస్సు జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ సంస్థలకు వివరించేందుకు దావోస్ వేదికను ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇందుకోసం 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో ఏపీ బృందం దావోస్ లో ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. దావోస్ పర్యటన కోసం చంద్రబాబు బృందం ఈ నెల 19న రాష్ట్రం నుంచి బయల్దేరనుంది. సీఎం వెంట పరిశ్రమలు, ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు అధికారులు కూడా దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సదస్సులో పాల్గొనే దిగ్గజ పారిశ్రామిక సంస్థలకు ఏపీలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ వివరించనున్నారు. ఏపీలో టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ తదితర అంశాలపై వివరించనున్నారు. రాష్ట్రంలో స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు.

# అదానీ సంస్థతో విద్యుత్ ఒప్పందం రద్దు








చెన్నై : అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఎఇఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ ( టిఎఎన్‌జిఇడిసిఒ) చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి.2020-2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకితో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర విద్యుత్ కంపెనీలు సెకితో ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2021 జులై, 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ఇందుకు సంబంధించి 54 పేజీల నేరాభియోగ పత్రాన్ని న్యాయవాదులు కోర్టు లో దాఖలు చేసినట్లు అమెరికా పత్రిక ఫైనాన్సియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ అభియోగ పత్రంలోని వివరాలను ప్రముఖ అమెరికన్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించడంతో ఈ భాగోతం బయటపడింది. నేరాభియోగ పత్రంలో కేటగిరీల వారీగా, వ్యక్తుల వారీగా ఎవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పడం లేదా హామీ ఇవ్వడమో చేశారని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీని కూడా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ప్రతివాదుల జాబితాలో చేర్చారు.

## కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే కోరికతో గట్టిగా పని చేస్తున్నాం : కేటీఆర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్పూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాతంగా ఉండాలని మనస్పూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు



సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



# ఈ ఏడాది ఉప ఎన్నికలు ఖాయం: కేటీఆర్

**ఈ కారు రేస్ కేసులో పసలేదు**

**తనను అరెస్ట్ చేయాలని రేవంత్ తపన**

**ఇప్పటికే అయిదుసార్లు ప్రయత్నించారు**

**ఈ కారు కేసు ఆరో ప్రయత్నం**

**తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగానే నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పార్టీ పిరాయించిన ఎమ్మెల్యే స్థానాలకు ఈ ఏడాది ఉప ఎన్నికలు రావడం పక్కా అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఇవాళ ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్పీకర్ తేల్చకుంటే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సంక్రాంతి తర్వాత సుప్రీంకోర్టుకు వెళతామన్నారు.హైదరాబాద్ – ఫార్ములా ఈ రేసు కేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని పునరుద్ఘాటించారు కేటీఆర్. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని.. కేసులో పసలేదని, అవినీతి లేనప్పుడు కేసు ఎక్కడిదని వ్యాఖ్యానించారు. కేసు వాదోపవాదాల్లో కోర్టులో జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసు ఓ లొట్టపీసు కేసు అని ఎద్దేవా చేశారు. తనను ఎలాగోలా జైలుకు పంపాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగా ఫార్ములా ఈ రేసు కేసుతో ఆరో విఫల యత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కారు రేస్ కేసులో తనను అరెస్ట్ చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలన్నారు.

**7న ఈడీ విచారణ...**

ఈనెల 7న ఈడీ విచారణకు నేను హాజరయ్యే విషయమై తన న్యాయనిపుణులు నిర్ణయిస్తారన్నారని పేర్కొన్నారు కేటీఆర్. తనకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందన్నారు. ఆర్ఆర్ఆర్ కాంట్రాక్టుల్లో రూ.12వేల కోట్ల అవినీతి జరుగబోతుందన్నారు. బడా కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ నాయకులు వేల కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాగా, కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారన్నారు.

## రైతన్నలకు కేంద్రం వరాలు.. ఎరువుల ధరలు భారీగా తగ్గింపు

మొదటిపేజీ తరువాయి

కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంచినట్లు వివరించారు. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేగాక పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచాలని నిర్ణయించింది. ఇక పంటల బీమా కోసం 50శాతం ప్రీమియంను కేంద్రం చెల్లించేందుకు కేబినేట్ అంగీకరించింది.. ఈశాన్య రాష్ట్రాలకు ఈ ప్రీమియం 90శాతంగా నిర్ణయించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ. 800 కోట్ల కేటాయించినట్లు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీ సోదాహరణగా వివరించారు.డీఏపీ ఎరువుల సబ్సిడీకి అదనంగా రూ.3,850 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సిడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.అదేవిధంగా 'ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పలు ముఖ్యమైన ప్రాజెక్టులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించిందిని రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.

## ఎంపీ కార్యాలయంలో కోలాహలంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు





**ప్రజాభూమి, అనంతపురము**

స్థానిక ఎంపీ కార్యాలయంలో నూతన సంవత్సరం–2025 వేడుకలు బుధవారం కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు, అధికారులు, అనధికార ప్రముఖులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా పోలీస్ అధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, డి ఆర్ డి ఏ, జెడి అగ్రికల్చర్, సీఈఓ జిల్లా ప్రజా పరిషత్, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ సంఘాలు, జిల్లా ప్రణాళిక అధికారి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, మహిళా సంఘాల ప్రతినిధులు, జిల్లా వైద్య అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ జిల్లాలోనే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మారెడ్డి జోగిరెడ్డి,మారెడ్డి భరత్ రెడ్డి లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మిద్దె మురళి

**ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)**



తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,తొండూరు మండల పరిశీలకులు మారెడ్డి భరత్ రెడ్డి లకు టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె.మురళినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మురళి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మీరు,మీ కుటుంబ సభ్యులు అందరూ ఆయురా రోగ్య అష్టశ్వర్యాలతో వెలుగొందాలని మరింత ఉన్నత స్థానానికి మీరు ఎదగాలని, రాబోవు రోజుల్లో మండల అభివృద్ధికి సహకరించాలని తెలియజేసి దుశ్శాల వాతో వారిని సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మిద్దె వేణుగోపాల్,జంగం బాలు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వరుడి కల్యాణోత్సవం





**ప్రజాభూమి, వేంపల్లె**

జనమేజయుడి కాలంలో వేంపల్లెలోని పాపాఘ్ని నది ఒడ్డున ఎద్దులకొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో భూదేవి శ్రీదేవి సమేత శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం తాళమేళాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించామని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి భక్త బృందం తెలిపింది. ఈ సందర్భంగా వేంపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య సహకారంతో వారి కుటుంబ సభ్యులు శరత్ బాబు, లక్ష్మీల చేతుల మీదుగా స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించామని తెలిపారు. అనంతరం వేంపల్లె గ్రామ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ సహకారంతో 5000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా తిలకించారు. ఆలయంలో శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారికి ఉదయాన్నే పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు.

## జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ కు ఘన సన్మానం

**ప్రజాభూమి, వేంపల్లె**

జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పని చేయవలసి ఉందని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా తిరుమలశెట్టి నాగ మల్లిఖార్జున ఆధ్వర్యంలో దాసరి రవిశంకర్ ని శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని చెప్పారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ కలిసి ఆయన బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీకి మంచి జరగాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, 2025 నూతన సంవత్సరం, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రమేష్ రెడ్డి, నారాయణ, వెంకట రమణ, చెన్నక్రిష్ణా రెడ్డి, పవన్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దగ్గుపాటికి శుభాకాంక్షల వెల్లువ

**కేక్ కటింగులు, పూల బొకేలు, శాలువాలతో ముంచెత్తిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**

**ఉదయం నుంచి సాయంత్రం వరకు జన సంద్రంగా మారిన అర్బన్ పార్టీ కార్యాలయం**





**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**

నగరంలో నూతన సంవత్సరం సందర్భంగా టీడీపీ అర్బన్ పార్టీ కార్యాలయం జనసంద్రంగా మారింది. బుధవారం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటెత్తారు. వీరే కాకుండా శ్రేయోభి లాషులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు.. ఇలా అన్ని వర్గాల వారు అర్బన్ కార్యాలయానికి తరలివచ్చారు. ఉదయం 6గంటలకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఇంటి వద్ద నుంచే శుభాకాంక్షల వెల్లువ ప్రారంభమైంది. ఆయన 9గంటలకు కార్యాలయానికి చేరుకోగానే.. అప్పటికే భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, వివిధ వర్గాల వారు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీ పడ్డారు. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యకర్తలు, నాయకులు తెచ్చిన భారీ కేక్ ను కట్ చేశారు. ఆ తర్వాత ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. జనం ఎక్కువగా రావడంతో కాసేపు తోపులాట కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రతి ఒక్కర్నీ ఎంతో ఓపిగ్గా పలుకరిస్తూ.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్బన్ కార్యాలయం ప్రాంగణమంతా పూల బోకేలు, పూలహారాలు, కేక్ లు, శాలువలతో నిండిపోయింది. రాత్రి వరకు ఈ జన ప్రవాహం ఏమాత్రం తగ్గలేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, తనను కలిసేందుకు ఎంతో ప్రేమగా వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా జరుపుకుంటున్న తొలి నూతన సంవత్సర వేడుకలు ఇవి అన్నారు. నన్ను గెలిపించిన అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. కీలకమైన వాటి విషయంలో ఇప్పటికే అడుగులు పడ్డాయన్నారు. తనను గెలిపించినందుకు కచ్చితంగా ఈ ఏడాది మంచి మార్పులు చూస్తారని భరోసా ఇచ్చారు. 2025వ సంవత్సరం ప్రతి ఒక్కరికీ సంతోషాన్ని, విజయాల్ని ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

# ఆనందోత్సవాల నడుమ నూతన సంవత్సర వేడుకలు

## -సందర్శకులతో కిటకిటలాడిన నేతల ఇళ్లు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాల నడుమ జరిగాయి. అర్ధరాత్రి 12 గంటలకు కాగానే యువకులు కేరింతలు కొడుతూ రోడ్లపైకి వచ్చి ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అదే విధంగా పలువురు కేకులు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కాగా బుధవారం ఉదయం నుండి నేతలు, ఉన్నతాధికారుల కార్యాలయాలు సందర్శకులతో కిటకిటలాడాయి. తమ నేతలు, అధికారులకు బొకేలు, పూలమాలలు, పండ్లు, స్వీట్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జిలు రాజ్యలక్ష్మి, లలితా లక్ష్మీలను పలువురు న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైకాపా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేత వేణు రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. దీనికి తోడు మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్ తదితరులు ఏపీపీ ఇందాద్ తో కేక్ ను కట్ చేయించారు. ఇకపోతే మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకటరాముడును తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలా ఉండగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుండి చర్చి నిర్వాహకులు చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చర్చిలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అదే విధంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల విరాట్లను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంత జీవనం సాగించాలని నేతలు ఆకాంక్షించారు.



## నడక నేర్వని మురుగునీరు నడిపించని పంచాయతీ సిబ్బంది

**ప్రజాభూమి ముద్దనూరు**



స్థానిక రైల్వే గేట్ సమీపంలో ఉన్నా కంచయ్య వీధిలో మురుగు కాలువలో నడక నేర్వని మురుగునీరు నడిపించని పంచాయతీ సిబ్బంది తరహాలో నెలలో మూడు నాలుగు సార్లు ఇదే తరహాలో మురుగునీరు ముందుకు సాగక వీధి వాసులు కంపుతో అవస్థలు పడుతున్నారు. ఈ వీధిలో చిన్నపాటిఓపెన్ డ్రైనేజ్ కాలువ ఉండడంతో వారానికి ఇలాంటి సమస్య ఉత్పన్నమైనప్పుడు ఒక్కొక్కసారి వీధి వాసులే శుభ్రం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు వాపోతున్నారు. డ్రైనేజ్ నీరు ముందుకు సాగకపోతే వీధి లో మురుగునీరు రహదారిపై చేరి దోమల అధికమై వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వీధివాసులు వాపోతున్నారు. అలాగే రైల్వే గేటు వేసినప్పుడు చిన్నపాటి వాహనాలు రైల్వే గేటు అవతల వైపు వెళ్లాలంటే వెళుతూ వీధిలో వెళుతూ నివసిస్తున్న వారిపై, పాదాచారుల పై మురుగునీరు మీద పడుతున్నాయని వారు వాపోతున్నారు. ఎలాగైనా మురుగునీరు నిలవకుండా ముందుకు సాగేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నూతన సంవత్సరంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన పథకాలన్నీ తక్షణమే అమలు చేయాలి

## మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువు..

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఉదయం స్థానిక వీర కమల్ థియేటర్ వద్ద ఏఐటియుసి నగర కార్యదర్శి టీ. అన్నవరం అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ విద్య, వైద్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందాలని, నిండు నూరేళ్లు జీవించాలని, ఇలాంటి వేడుకలు ఎన్నెన్నో జరుపుకోవాలని ప్రజా సంఘాల బాధ్యులు అందరికీ విప్లవ అభినందన తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన పథకాలాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి దద్దెనెక్కారని కానీ పథకాల మాత్రం ఇప్పటివరకు అమలు చేయలేదని, పథకాల అమలు చేయకపోతే ప్రజలు ప్రభుత్వంపై తిరిగిపాటు చేస్తారని, ప్రజలపై భారం మోపేందుకు సిద్ధమవుతున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపులు ఉపసంహరించుకోవాలని, సర్ చార్జీల పేరుతో వసూలు చేస్తున్న విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని, నిత్యవసర వస్తువులపై అధిక ధరలు నియంత్రించాలని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాల అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి 5 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ సదుపాయం కల్పించి వారిని ఆదుకోవాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారంగా సంక్షేమ బోర్డును యధావిధిగా పున ప్రారంభించి, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ప్రసాదన్నారు. సెస్ రూపంలో వసూలు చేస్తున్న 1 శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని ఆయన అన్నారు. మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువైందని, గుడికి, బడికి మినిమం దూరం లేకుండా మద్యం అమ్మకాల షాపులకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని, మద్యం అమ్మకాలపై సమయపాలన లేకుండా 24 గంటలు మద్యం అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, గత ప్రభుత్వంలో కొంతవరకు మద్యాన్ని అరికట్టిందని, కానీ ఈ ప్రభుత్వంలో కాకినాడలో కొండయ్య పాలెం, గాంధీనగర్, రామారావు పేట తదితర ప్రాంతాల్లో తెల్లవారులు అమ్ముతున్న ఎక్సేంజ్ అధికారులు పట్టించుకోవడంలేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను విధుల నుండి బహిష్కరించాలని ప్రసాదన్నారు. ఈ నూతన సంవత్సరంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రవేశపెట్టిన పథకాలు అమలు దిశగా పాలన కొనసాగించాలని, లేకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతామని ప్రసాదన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.రామయ్య, అప్పన్న, కటారి సత్యనారాయణ, వెలుగుబంట్ల శ్రీనివాసరావు, బాబ్జి, అర్జున్ రావు, సూర్య ప్రకాష్, శ్రీరంగం శ్రీనివాస్, జనపల్లి అప్పన్న, లక్ష్మణ్, చిట్టిబాబు, ప్రసాద్, శ్రీను, రాంబాబు, శివ, అన్నవరం, మధు పాల్గొన్నారు.

## అతిరథ మహారథులు చే జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం





ప్రజా భూమి, జీలుగుమిల్లి

నూతన సంవత్సర సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నూతన క్యాంపు కార్యాలయం నేడు బర్రింకలపాడు గ్రామంలో ఏజెన్సీ టైగర్ శ్రీ కరాటం రాంబాబు , జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డమనుగు రవి కుమార్ ప్రారంభించారు.నూతన సంవత్సర సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలుపుటకు పోలవరం నియోజకవర్గ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మరియు వారి సిబ్బంది నూతనంగా ప్రారంభించబడిన జనసేన పార్టీ కార్యాలయనీ సందర్శించారు.శాసనసభ్యులకు ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలను అందజేశారు. పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిఐలు, ఏడు మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోబిజెపి పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాజ్ ప్రసాద్, మండల అధ్యక్షులు కార్యదర్శులు, నియోజవర్గ నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు కార్యకర్తలు, జన సైనికులు వీర మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. ఈనెల 8వ తేదీన జరిగే తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు శాసనసభ్యులు చెప్పారు. ఆ కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రతి ఒక్కరిని కోరారు.

## చింతలపూడి ఎమ్మెల్యే కుమార్ ను కలిసిన తాడిచర్ల నాయకులు



ప్రజా భూమి, కామవరపుకోట

నూతన సంవత్సర సందర్భంగా చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కామవరపుకోట మండల లోని తాటిచెర్ల టిడిపి నాయకులు గ్రామ కార్యదర్శి అబ్బూరి లక్ష్మీనారాయణ బృందం. మాజీ ఎంపీపీ మద్దిపోటీ నాగేశ్వరరావు వడ్లపూడి దుర్గాప్రసాద్ కారే సల్మాన్ రాజ్ కలిసిన వారిలో ఉన్నారు.

## బీసీ కాలనీ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం





మండల కేంద్రం విఆర్ పురం బీసీ కాలనీలోనీ ట్రూత్ ఇవాంజిలికల్ చర్చిలో రెవ,పాస్టర్ కె కృపారావు ఆద్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా క్రైస్తవ భక్తులు, ఉదయాన్నే పవిత్ర స్నానలాచరించి కొత్త బట్టలు ధరించి బీసీ కాలనీ చర్చిలోని ప్రత్యేక ప్రార్ధనలు దేవుని పాటలు పాడుకొని కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. జరిగిన ఈ నూతన సంవత్సర వేడుకలకు దాదాపు 450 మందికి భోజనాలు స్విట్లు, అరటి పండ్లు వచ్చిన వారికి భక్తితో ప్రార్ధనలు చేశారు. వచ్చిన వారందరు దేవుని నూతన సంవత్సరాల వాగ్దానాలు తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతరేగుపల్లి పాస్టర్ ప్రవీణ్ జోషప్,డి టి గూడెం పాస్టర్ కె సురేష్ పాల్, పెద్దమట్టపల్లి పాస్టర్ పి గాబ్రియేల్, గొల్లగూడెం పాస్టర్ కె సామ్యూల్,వి ఆర్ పురం పాస్టర్ కె కృపారావు, టి ఈ సి సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జెకె సి ట్రస్ట్ ద్వారా బాదిత కుటుంబానికి 5 వేలు వితరణ.

ప్రజాభూమి, వి.ఆర్.పురం




మండలంలోని పైడిగూడెం గ్రామానికి చెందిన కందుకూరి వరమ్మ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందింది. కుటుంబ ఆర్ధిక సమస్యల కారణంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానికుల సలహా మేరకు బుధవారం మృతురాలి తనయుడు వెంకన్నకు జే కే సి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీరామ్, పసుపులేటి సాల్మన్ రాజు, జెకెసి ట్రస్ట్ సభ్యులు ఎస్.కె రసూల్, ఎస్ కే రియాజ్, ఎస్కే షాజహాన్, నటరాజ్, రాచూరి చంద్రశేఖర్, వైహిదుల్ల ఖాన్ పాల్గొన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రం అయినా రేఖపల్లి సెంటర్ లో యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవాల రాష్ట్ర మహాసభలు సందర్భంగా ప్రతి మండలంలో జెండా ఎగర వెయ్యాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం రేఖపల్లి సెంటర్ లో జెండా ఆవిష్కరణ సీనియర్ యుటిఎఫ్ సభ్యులు బి. రవికుమార్ చేతులు మీదుగా జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం స్వర్ణోత్సవ మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్ నాగేశ్వరావు, జిల్లా అడిట్ సభ్యులు డి వి వి సత్యనారాయణ మాట్లాడుతూ 1974 వ సంవత్సరంలో ఒక చారిత్రక అవసరంగా, ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్ను పాటి లక్ష్మయ్య ఆశయ సాధనే లక్ష్యంగా ఏర్పాడిన యు.టి.ఎఫ్. విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమం, తద్వారా సమాజాభివృద్ధికై కృషి చేస్తుందని, అవిశ్రాంత పోరాటాలు, ఆర్థిక క్రమశిక్షణ, రాజీలేని అవినీతి వ్యతిరేక పోరాటాలు, స్వతంత్ర కార్యాచరణ, సమర్ధ నాయకత్వం, కార్యకర్తల త్యాగ బుద్ధి వంటి విభిన్న లక్షణాలు కలిగి ఉండడమే గాక ఐక్య ఉద్యమాలకు కీలక పాత్ర పోషిస్తూ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు, సామాజిక అవసరాలకు అనుగుణంగా పనిచేయడం వలన అనేక మంది ఆదరాభిమానాలతో ఈ పురోభివృద్ధి సాధ్యమైందని, నేడు ఉపాధ్యాయులకు మెరుగైన ఆర్థిక, పరిస్థితి, సౌకర్యాలు సాధన లో ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యన్ జగదీష్. కె వెంకటేశ్వర్లు. యన్ రామకృష్ణ.యం బాబు. పి రాజు. ఏ. రాము. కె రాజశేఖర్ టీ అర్జున్. పి లింగారెడ్డి. కె రమేష్ జె వెంకటరెడ్డి. సిహెచ్. వెంకన్నబాబు పాల్గొనడం జరిగింది.

## ఎం.పీ.డీ.ఓ గా జి.మణికుమారి బాధ్యతలు స్వీకరణ

ప్రజాభూమి,టి.నరసాపురం.



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి .మణికుమారి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు గతంలో పనిచేస్తున్న ఎంపీడీవో పదవీ విరమణ తో ఏవోగా పనిచేస్తున్న మణి కుమారికి ఇన్చార్జ్ ఎంపిడిఓ గా నియమించడంతో బాధ్యతలు చేపట్టారు గతంలో మణి కుమారి చింతలపూడి ఎంపీడీవో గా పనిచేశారు ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన మణికుమారి ని మండల విద్యాశాఖ అధికారి టి రామ్మూర్తి పలువురు అధికారులు అభినందించారు

## శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజా భూమి భీమవరం





భీమవరం ఇలవేల్పు శ్రీ శ్రీ మావుళ్లమ్మ అమ్మ వారిని బుధవారం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేళ తాళాలతో, మంత్రోచ్ఛారణల మధ్య ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు జిల్లా కలెక్టరును అంతరాలయంలోనికి తోడుకొని వెళ్లారు. వేద పండితులు జిల్లా కలెక్టరు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హారతులు అంద జేశారు. అనంతరం ఆశీర్వాచన మండపం నందు జిల్లా కలెక్టరు, కుటుంబ సభ్యులను ఆసీనులు చేసి ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రాన్ని కప్పగా, వేద పండితులు మంత్రోచ్ఛారణాల మధ్య ఆశీర్వచనాలను అందజేశారు. ప్రసాదాలను, అమ్మ వారి చిత్రపటాన్ని ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ జిల్లా కలెక్టరుకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లా ప్రజ లందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని, రైతులంతా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిఇవో సుబ్బారావు, ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ, ఆలయ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

### జ్యోతుల నెహ్రూ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ





ప్రజా భూమి జగ్గంపేట

నూతన సంవత్సరం సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్నవరం సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దాపురం ఆర్డీవో, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, కాకినాడ జిల్లా ఎలక్ట్రికల్ ఎస్సీ దోమ పిడి, పెద్దాపురం, కోరుకొండ సబ్ డివిజన్ లోని ముఖ్య అధికారులు, జగ్గంపేట నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా టిడిపి నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు.

## తుమ్మలపల్లి రమేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకుని కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలోని జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ స్వగృహానికి విచ్చేసి రమేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గం లోని గోకవరం, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల నుంచి భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. 6000 మందికి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ అన్ని రకాలుగా కలిసి రావాలన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఈ సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబారీ స్థాయిలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### పోటీపడిన ప్రజలు నాయకులు అధికారులు







ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

నూతన సంవత్సర వేడుకలను ప్రత్తిపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా శుభాకాంక్షలు బుధవారం తరలి వచ్చారు. ఎమ్మెల్యే సత్యబాబు శుభాకాంక్షలు తెలిపిన వారిలో నియోజకవర్గ ప్రజలతో పాటు మండల, నియోజకవర్గ, జిల్లా అధికారులు, ఉద్యోగులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు . ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆమె పలకరిస్తూ ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉన్న అవకాశలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానం సంపాదించుకోవాలి

### ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ నారాయణ రావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




నూతన సంవత్సర వేడుకులను పురస్కరించుకుని కాకినాడ సిటీ వాడబలిజ మత్స్యకార అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావుని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పమాలలేసి, దుశాల్వాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగడం ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని హితవు పలికారు. వాడబలిజ మత్స్యకారుల అభివృద్ధి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త సంవత్సరం అందిరికి మేలు, మంచి చేయాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా వాడబలిజ మత్స్య కార అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలపల్లి కామరాజు మాట్లాడుతూ తమ ఆవిర్భావానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్సీ పద్మ శ్రీ నారాయణ రావు కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చుక్కా నూకరాజు, సెక్రటరీ గరికిన సతీష్ బాబు, ట్రెజరర్ లయన్ పిరిది మంగరాజు, పెద్దలు బడేగోవింద్, పేర్ల రజిని ఉన్నారు.

## హైందవ శంఖారావం సభకు వేలాదిగా తరలి రావాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో సూర్యరాయ విద్య గ్రంథాలయంలో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన కొండెపూడి శంకర్రావు విశ్వహిందూ పరిషత్, ఇతర హిందూ సంఘాలు ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీన విజయవాడ సమీపంలో గన్నవరం నందు నిర్వహించే "హైందవ శంఖారావం"సభకు వేలాదిగా తరలి రావాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు శ్రీ రవిశంకర్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామాలలో అవగాహన కల్పించుటకు ప్రచార రథాన్ని ప్రారంభం చేశారు.. పెమ్మరాజు రామచంద్రరావు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హైందవ సోదరా, సోదరీమణులు సభకు హాజరు కావడానికి అవసరం అయిన రవాణా, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకరరావు, గోవిందు, పిఠాపురం మండల కన్వీనర్ కంబాల నాగేశ్వరావు, సింహాద్రి మాస్టర్, ఈగల త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరు సన్మోహన్ సగిలికి వేదాశీర్వచనం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి కి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డీఎల్వి. రమేష్ బాబు,ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కలెక్టర్ ను ఆయన ఛాంబరులో మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా కప్పి నోటు పుస్తకాలు, సత్యనారాయణ స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో కె.వెంకట్రావు లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కులు అందజేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య



ప్రజా భూమి తుని

పలిస్తే పలికే ప్రజా బాంధవీ.అన్నార్తులకు ఆపద్బాంధవిరాలు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య.అభివృద్ధి పనులే కాదు ప్రజాసంక్షేమం తన బాధ్యత ఎమ్మెల్యే యనమల దివ్య ఆదిశగా నిరుపేదలకు ఆశా జ్యోతిగా నిలిచారు.తుని నియోజకవర్గానికి చెందిన మూడు పేద కుటుంబాలు ఇచ్చిన దరఖాస్తులను సీఎం దృష్టి తీసుకెళ్ళిన ఎమ్మెల్యే యనమల దివ్య బాధితులకు ఆర్థిక సహాయం కోసం సిఫార్సు చేసారు.దీనికి స్పందించిన సీఎం. ముగ్గురికీ ఆర్థిక సాయాన్ని ముంజూరు చేసారు ఇందుకు సంబంధించిన చెక్కులను ప్రభుత్వ విఫ్ యనమల దివ్య చెక్కులను లబ్దిదారులకు అందజేసారు.ఈకార్యక్రమంలో సుర్ల లోవరాజు,మోతుకూరి వెంకటేష్,కుసుమంచి సత్యనారాయణ , వంగలపూడి నాగేశ్వరరావు,యాదాల లోవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ప్రజలు




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

నూతన సంవత్సర వేడుక సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయితీలో షిరిడీ నగర్ లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలకు ప్రత్తిపాడు మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వూట వీరబాబు సారధ్యంలో ఘనంగా నిర్వహించారు.ఏలేశ్వరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు నీలి సురేష్ , రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ శ్రీను సారధ్యంలో ప్రత్తిపాడు మండల మాజీ మండల అధ్యక్షులు బండారు శ్రీను , రౌతులపూడి మాజీ మండల అధ్యక్షులు కూరాకుల రాజా , మాజీ మండల అధ్యక్షులు వూట శ్రీను , గరిక నాగు ,ప్రత్తిపాడు నియోజకవర్గ 4 మండలాల నుండి బిజెపి పార్టీ శ్రేణులు , నాయకులు ప్రజలు తరలి వచ్చి కాకినాడ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వృద్ధులకు పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో పి జనార్ధన్ రావు– శ్రీ కళ దంపతులు తమ పెళ్ళి రోజును పురస్కరించుకుని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ వివాహ దినోత్సవాన్ని ఆడంబరంగా చేసుకునే అవకాశం ఉన్నా పేద కుటుంబాలకు చెందిన వృద్ధుల సమక్షంలో పెళ్లి రోజులు జరుపుకొని వారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్న దంపతులు అభినందనీయులని అన్నారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ జనవరి 1న ఆ దంపతుల వివాహం జరగడం చాలా విశేషమని అన్నారు .ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్ శ్రీ నగేష్ ,రాజా తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవన తత్త్వం సవ్య దశలో మనుగడ సాగించే అవకాశం ఏర్పడుతుంది

### నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా

ప్రజల భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో రైల్వే బ్రిడ్జి పక్కన నూతన ఆశ్రమంలో డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడు తూ జీవితం యొక్క అర్థాన్ని పరమార్థంగా మార్చుకొనే మహోన్నత మానవతా దేవాలయం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని పీఠాధిపతి డా ఉమర్ ఆలీషా స్వామి వారు అనుగ్రహ భాషణ చేశారు. బుధవారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆద్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డా ఉమర్ ఆలీషా స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆంగ్ల నూతన సంవత్సర మహాసభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. డా ఉమర్ ఆలీషా స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక తాత్విక ఔషదం మానసిక వ్యవస్థను నియంత్రించి, యువత నిరాశ, నిస్పృహకు లోనుకాకుండా, మానవ జీవన తత్వం సవ్య దశలో మనుగడ సాగించే అవకాశం ఏర్పడుతున్నది అని అన్నారు. మానవ కల్యాణం కొరకు ఉపయోగ పడే, చిన్నారుల కోసం తాత్విక బాల వికాస్, యువత కోసం తాత్విక యువ వికాస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మానవాళిలో ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞాన జ్యోతులను ప్రజ్వలింప చేసి, విశ్వ మానవ శాంతి కోసం, ప్రతీ ఒక్కరిలో మానవత్వపు విలువలు వికసింప చేస్తున్నామని ఆయన అన్నారు. తాత్విక బాల వికాస్ విద్యార్థులు అభినవ చంద్రక్, లిఖిలా ఉమామహేశ్వరీ, అమరనాధరెడ్డి, సంహిత, ఉర్విషా ప్రసంగాలు సభికులను అలరించాయి. ప్రొఫెసర్ జయ శంకర్, తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఎన్. రామ గోపాల వర్మ డ్రోన్ పైలట్ శిక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించి, యువత ఉపాధి అవకాశాలు సభకు వివరించారు. సెంట్రల్ కమిటీ సభ్యులు ఎన్టీవీ ప్రసాద వర్మ, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పీఠం విశ్వ వ్యాప్తికి సభ్యుల 72 విభాగాల్లో సేవా సహకారం కోరారు. 2025 సంవత్సరానికి సంగీత స్వర నిధి యేడిద సుబ్రహ్మణ్యం స్మారక సంగీత శిరోమణి అవార్డును ఇద్దరు ప్రముఖ సంగీత సేవకులు ఎం.ముకుంద ప్రవీణ్, ఉమామహేశ్వరి దంపతులకు రూ.25వేలు నగదు బహుమతి, ప్రశంశ పత్రములు, జ్ఞాపికలతో బహూకరించి, ఘనంగా సత్కరించారు. ఎన్టీవీ ప్రసాద వర్మ సంగీత స్వర నిధి యేడిద సుబ్రహ్మణ్యం పీఠానికి చేసిన సంగీత సేవలు సభకు వివరించారు. 2025 నూతన సంవత్సర సభలో జేబు కాలమానిని, డైరీలను, గోడ క్యాలెండర్ లను స్వామి ఆవిష్కరించి దాతలకు వాటి ప్రతులను బహుకరించారు. ఉమర్ ఆలీషా డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా ఒక నిరుపేద మహిళకు ఒక కుట్టు మిషన్ బహుకరి%శీ%చారు. డా ఉమాలతాశ్రీ ఈ కార్యక్రమానికి సహకరించారు. పక్షులకు ఆహారం కొరకు ధాన్యపు కుచ్చులను స్వామి వారి సోదరుడు అహ్మద్ ఆలీషా మరియు 13 మంది వివిధ విభాగాల్లో సేవలు అందించిన వాలంటీర్లకు స్వామి అందచేశారు. తాత్విక బాల వికాస్ విద్యార్థులు అభినవ్ చంద్రక్, ఉర్విష, సంహితలను స్వామి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి సోదరులు పాల్గొన్నారు. సెంట్రల్ కమిటీ సభ్యులు ఏవివి సత్యనారాయణ, డా పింగళి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సర పుణ్యకాలంలో 126 మందికి పీఠాధిపతి డా ఉమర్ ఆలీషా స్వామి వారు మహా మంత్రం ఉపదేశించారు. నూతన సంవత్సర సభకు హాజరైన వేలాది సభ్యులకు, భక్తులకు, అతిథులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించారు.

## సిఐటియు నాయకుడి రొంగల ఈశ్వరరావు అరెస్టు ని నిరసిస్తూ రాస్తారోకో.

### జీడీ పిక్కల ఫ్యాక్టరీ కి చెందిన 409 కుటుంబాల కోసం పోరాటం చేస్తే అరెస్ట్ చేస్తారా...? కార్మికుల ఆవేదన..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ అర్ధాంతరంగా మూసివేసి 409 మంది రోడ్డున పడ్డ కార్మికుల తరపున 47 రోజులుగా పోరాటం చేస్తున్న సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఏలేశ్వరం బాలాజీ చౌక్ వద్ద కార్మికులు బుధవారం రాస్తారోకో చేసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషు బాబ్జి మాట్లాడుతూ జీడి పిక్కల ఫ్యాక్టరీని మూసివేయడంతో రోడ్డును పడ్డ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని నిర్వహిస్తున్న ఆందోళనలకు రొంగల ఈశ్వరరావు నాయకత్వం వహిస్తున్నారనే అక్రమ కేసు పెట్టి మంగళవారం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఉంచారని ఆరోపించారు. యాజమాన్యం ప్రజాప్రతినిధులు ఒత్తిడి మేరకు కేసు నమోదు చేశారని, నాయకుడు పై కేసు పెడితే కార్మికులు ఉద్యమాన్ని నిలిపివేస్తారని కుటిల ప్రయత్నాలు సాగవని ఆయన హెచ్చిరించారు . సిఐటియు నాయకులను అక్రమ కేసులు పెట్టి నిర్బంధం చేస్తే భయపడేది లేదని ఆయన మరోసారి హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2 న జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే ఈ నెల ఐదున చలో కలెక్టరేట్ నిర్వహిస్తామన్నారు.%శీ% అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకొని నిరసన చేపట్టి అనంతరం పోలీస్ సిబ్బందితో అక్రమ కేసు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగుల ఈశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, ఎస్ కే పద్మ, నెక్కిళ్ళ శ్రీను, కొల్లి సతీష్ కుమార్, నిట్ల శ్రీను జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మిక నాయకులు ఏ వీరబాబు చక్రధర్ గోవిందు, ధర్మాజీ, లోవరాజు, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, వరలక్ష్మి, సత్య, చంటి కార్మికులు ఉన్నారు.

## హైందవ దేవాలయాలకు స్వయంప్రతిపత్తిని కూటమి ప్రభుత్వం కల్పించాలి

### హైందవ శంఖారావ సభ కి విజయవాడ తరలిరండి.
### బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఆంధ్రప్రదేశ్ లో హైందవ దేవాలయాలు,సనాతన ధర్మం పరిరక్షణ కోసం ఈ నెల 5 న విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావం సభకు హిందువులు తరలి రావాలని బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ చిన్నింపేట లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లపు సూర్యనారాయణ పాల్గొని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఆధీనం లో ఉన్న హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించి,హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని కోరారు. భారీ బహిరంగ సభకు 10 లక్షల మంది హిందూ బంధువులు హాజరైతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం నీటి సంఘం డైరెక్టర్ దాడి అప్పాజీ, మళ్ళ రాణి, యల్లపు వరలక్ష్మి, అజయ్,కుమారి పాల్గొన్నారు.

## యనమలకు ఉమ్మడి జిల్లా నేతల న్యూ ఇయర్ గ్రీటింగ్స్ అగ్ర నేతలతో తేట గుంట కిటకిట






ప్రజా భూమి తుని

ఉదయమంతా తుని నియోజకవర్గ ప్రజలూ... మధ్యాహ్నం నుంచి ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు కూటమి నేతలు తెలుగు దేశం పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడికి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ చెప్పేందుకు తేట గుంట క్యాంప్ కార్యాలయానికి తరలి వచ్చారు.మాజీ డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప యనమల లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . అదేవిధంగా మండపేట సీనియర్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర్రావుటీడీపీ సిద్ధాంత కర్త యనమలకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్ చెప్పారు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కూడ తేట గుంటలో జరిగిన న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కుహాజరైయ్యారు.అలాగే ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చి బాబు కూడ యనమల కు న్యూ ఇయర్ విషెష్ తెలిపారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కూడ అగ్ర నేతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు టీడీపీ,జనసేన బీజేపీ జిల్లా నేతలు తేటగుంట క్యాంప్ కార్యాలయానికి క్యూ కట్టారు.

## మాజీ ఎమ్మెల్యే వర్మకి శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన టిడిపి నాయకులు

### అంబరాన్ని తాకిన సంబరాలు నూతన సంవత్సర వేడుకల్లో వర్మకి శుభాకాంక్షలు తెలిపేందుకుఇవ్వడానికి పోటీపడ్డ టిడిపి.కార్యకర్తలు.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా పాత టిడిపి ఆఫీస్ దగ్గర నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కి శుభాకాంక్షలు తెలిపేందుకు టిడిపి శ్రేణులు పోటెత్తారు . పిఠాపురం నియోజకవర్గ నలుమూలల నుండి భారీ ఎత్తున తరలి రావడంతో పాత తెలుగుదేశం టిడిపి ఆఫీస్ ప్రాంగణం జనసంద్రంలా మారింది. ఒక ప్రక్క అధికారులు, మరోపక్క టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులుతో కళాశాల ప్రాంగణం సందడి పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ రాష్ట్ర అధికార ప్రతినిధి కి శుభాకాంక్షలు తెలిపేందుకు టిడిపి నాయకులు, ప్రజలు, అభిమానులు పోటీపడ్డారు. ఒక దశలో ఎక్కడికి తరలివచ్చిన ప్రజలను నియంత్రించటం కష్టతరమైంది. పోలీసుల సహకారంతో కార్యక్రమం ఆద్యంతం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రం స్వర్ణాంధ్ర అవుతుందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు తెలుగు ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు . మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సౌభాగ్యం తో ఉండాలని అన్నారు.ప్రజా సంక్షేమాన్ని– ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరికి సహకారంతో చేసి చూపిస్తామన్నారు. ఈ టిడిపి నాయకులు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## ఆర్డీవో అఖిల చేతుల మీదుగా మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ విడుదల!



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ని ఆర్డీఓ దేవరకొండ అఖిల విడుదల చేసారు. బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకుని మోడరన్ విద్యాసంస్థలు అధినేత జీవి రావు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా ఆర్డీఓ అఖిల మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకను ప్రోత్సాహించేలా మ్యాగజైన్ ని రూపొందించడం మంచి ప్రయత్నం అన్నారు.ఈ సందర్భంగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి రావు,మాట్లాడుతూ గతంలో ప్రతీ సంవత్సరం మ్యాగజైన్ రూపొందించడం జరిగేదని, మళ్ళీ ఈ సంవత్సరం ఆసంప్రదాయం పునః ప్రారంభించడం సంతోషదాయకంగా ఉందన్నారు.అనంతరం కాకినాడ వేగా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు హుషారుగా సాగాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వేంకటేశ్వర్లు, ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరితో హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం. చిట్టిబాబు, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## బోసు ఇంట అభిమానుల సందడి!

### బోసు సూర్యప్రకాష్ కు శుభాకాంక్షలు వెల్లువ.



ప్రజాభూమి, రామచంద్రపురం

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ సూర్య ప్రకాష్ ఇంట నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ పరిధిలో ఆపార్టీ శ్రేణులు , సర్పంచులు ఎంపీటీసీలు, అభిమానులు అధికారులు పోటెత్తి సందడి చేశారు.



ప్రతి ఏడాది హసన్ బాద గ్రామంలో ఆయన స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో బుధవారం నూతన సంవత్సర పురస్కరించుకుని రామచంద్రపురం నియోజవర్గ పరిధిలో గల కాజులూరు కే .గంగవరం రామచంద్రపురం మండలాల్లో ఆపార్టీ శ్రేణులు నేతలు,అభిమానులు, పోటెత్తారు. జాతరను తలపించే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చి ఆయన ఇంట క్యూ కట్టారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గజమాల,పూలమాలలు వేసి, శాలువాలతో ని ఘనంగా సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. వచ్చిన వారందరికీ బోసు సూర్యప్రకాష్ లు చిరునవ్వుతో ఆహ్వానించి స్వాగతం పలికారు.ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పార్టీ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## సిఐటియు కార్యకర్త రొంగల ఈశ్వరరావు అక్రమ అరెస్టును ఖండించండి. సిఐటియు పిలుపు

### కార్మికులకు న్యాయం కోరితే, అరెస్టు చేయించడం దుర్మార్గం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, చిన్నింపేట గ్రామం నందు అనుమతులు లేకుండా మూసివేసిన ఇంటర్ స్నాక్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతూ 45 రోజుల నుండి కార్మికులు చేస్తున్న శాంతియుత ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న సిఐటియు కాకినాడ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజకుమార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

వివరాల్లోకెళితే జర్మనీ దేశానికి చెందిన మల్టీ నేషనల్ కంపెనీ ఇంటర్ స్నాక్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను మూసివేస్తున్నట్లు 2024 అక్టోబర్ 29న యాజమాన్యం నోటీసు అందించిన నాటినుండి కార్మికులు ఉపాధి భద్రత కోరుతూ ఆందోళన బాట పట్టారు. గత 45 రోజుల నుండి మూసివేసిన పరిశ్రమను తెరిపించాలని కార్మికులు చేస్తున్న ఆందోళనను విచ్ఛిన్నం చేయాలని యాజమాన్యం, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కయి ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న సిఐటియు నాయకుడైన రొంగల ఈశ్వరరావుపై అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. ఉన్న ఉపాధి పోయిన కార్మికులకు న్యాయం కోరితే అక్రమ కేసులు పెట్టి వేధించడం వెనుక ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పాత్రపై కార్మికులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ తెలుగుదేశం గెలుపుకు కృషిచేసిన కార్యకర్తలనికుడా చూడకుండా ఇలా యాజమాన్యంతో మిలాఖత్ అయ్యి సొంతపార్టీ కార్యకర్తలకు అన్యాయం చేయడానికి యాజమాన్యం ఇచ్చిన ముడుపులే కారణమని ఆరోపించారు. తక్షణం బేషరతుగా రొంగల ఈశ్వరరావుని విడుదల చేసి అక్రమ కేసులు ఎత్తివేయాలని, అనుమతులు లేకుండా మూసివేసిన పరిశ్రమను తెరిపించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## నూతన సంవత్సరంలో రాష్ట్రం స్వర్ణాంధ్ర కానుంది!కార్మిక శాఖ మంత్రి సుభాష్.

### మంత్రి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన అధికారులు, కూటమి శ్రేణులు.

ప్రజాభూమి,రామచంద్రపురం,








నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులువాసంశెట్టి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు కూటమి శ్రేణులు పోటెత్తారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున తరలి రావడంతో రామచంద్రపురంలో వి ఎస్ ఎం కళాశాల ప్రాంగ ణం జనసంద్రంలా మారింది. ఒక ప్రక్క అధికారులు, మరోపక్క కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులతో కళాశాల ప్రాంగణం సందడి పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నాయకులు, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు కూటమి నాయకులు, ప్రజలు, అభిమానులు పోటీపడ్డారు. ఒక దశలో ఎక్కడికి తరలివచ్చిన ప్రజలను నియంత్రించటం కష్టతరమైంది. పోలీసుల సహకారంతో కార్యక్రమం ఆద్యంతం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రం స్వర్ణాంధ్ర అవుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు. తెలుగు ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరం అందరికీ ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు. 2024 లో సంవత్సరంలో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోందని అన్నారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేసి, పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామన్నారు. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపామన్నారు. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం అన్నారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు కృషితో నాంది పలికామన్నారు. 'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని- ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరికి సహకారంతో చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ కార్యాలయంలో పోటెత్తిన జనం...!జనసేన ఇన్చార్జి చంద్రశేఖర్ కి శుభాకాంక్షలు వెల్లువ.

### అధికారులు, నేతలు, అభిమానులుతో జాతరలా సందడి.

ప్రజాభూమి, రామచంద్రపురం.







రామచంద్రపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ పరిధిలో ఆపార్టీ శ్రేణులు , సర్పంచులు ఎంపీటీసీలు, అభిమానులు అధికారులు పోటెత్తారు . ప్రతి ఏడాది రామచంద్రపురంలో ఆయన స్వగృహం సమీపంలో పార్టీ కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో పార్టీ కార్యాలయంలో జనం పోటెత్తారు. జాతరను తలపించే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చారు. ఇక అధికారులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయం, మునిసిపాలిటీ ఇలా అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు చంద్రశేఖర్ ఇంటి వద్దకు క్యూ కట్టారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి, శాలువాలతో చంద్రశేఖర్ ని ఘనంగా సత్కరించారు. వచ్చిన వారందరికీ ఆయన చిరునవ్వుతో ఆహ్వానించి స్వాగతం పలికారు. నియోజకవర్గంలో పోలీసు అధికారులు , సిబ్బంది ఆయన కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, డ్వాక్రా మహిళలు, వార్డు కౌన్సిలర్ లు వివిధ కుల సంఘాల నాయకులు, జనసేన, టిడిపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతనోత్సాహంతో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేద్దాం కలిసి కట్టుగా అడుగులు వేద్దాం

### తూర్పుగోదావరి జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





నూతన సంవత్సర వేళ ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను, ప్రజా ప్రయోజన పథకాలను అమలు చేయడంలో నూతనోత్సాహంతో పని చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో సాదాసీదాగా నూతన సంవత్సర వేళ అభినందనలు అందజేసేందుకు తనను కలిసిన అధికారులతో కలెక్టరు మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అమలు చేయడం జరుగుతోందనీ, వాటిని విజయవంతంగా ప్రజలకి చేరవేయడం లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూతన సంవత్సర దినోత్సవ స్ఫూర్తితో సమిష్టిగా పని చెయ్యడం ద్వారా జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా సమిష్టిగా అడుగులు వేద్దాం అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా కలెక్టర్ ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీఓ లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఇతర శాఖల అధికారులు, అధికార, అనధికారులు కలవడం జరిగింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన కారణంగా సంతాప దినాలు నేపథ్యంలో ఆడంబరాలకు దూరంగా నూతన సంవత్సర కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు అభినందనలు వెల్లువ

### కొత్త సంవత్సరంలో రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేద్దామని అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన మంత్రి దుర్గేష్

### ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపిన మంత్రి దుర్గేష్

### త్వరలోనే రాష్ట్ర ప్రజలు అభివృద్ధి ఫలాలు చూడబోతున్నారు అని ప్రజల్లో ఉత్సాహం మంత్రి దుర్గేష్

### తమ అభిమాన నేత మంత్రి దుర్గేష్ ని కలిసామన్న ఆనందంలో ప్రజలు, అభిమానులు



ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు/ రాజమహేంద్రవరం

కొత్త సంవత్సరంలో రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేసి సరికొత్త ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మించుకుందామని ప్రజలందరికీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. బుధవారం నిడదవోలు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ను వేద మంత్రోచ్చరణల మధ్య వేదపండితులు ఆశీర్వదించారు. అనంతరం మంత్రి దుర్గేష్ ప్రజలతో కలిసి న్యూ ఇయర్ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు మంత్రి దుర్గేష్ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తో కరచాలనం చేసిపలువురు ఫోటోలు దిగారు. పలువురు అభిమానులు మంత్రి దుర్గేష్ తో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలుపుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని అధికారులు, నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలు చూస్తారని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా న్యూ ఇయర్ క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలు, పలువురు అభిమానులు తమ అభిమాన నేత మంత్రి దుర్గేష్ ను కలిసామని ఆనందం వ్యక్తం చేస్తూ మురిసిపోయారు.



## అందరి ఆరోగ్యం మా కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి

### - సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

(పెన్‌పోరాటం) రాజమహేంద్రవరం :



ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే మానవ వనరులు సద్వినియోగం అయ్యి సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయం వద్ద నూతన సంవత్సరం [illegible] పురస్కరించుకుని ఆయన ముగ్గురికి రూ. 2.40 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందచేశారు.

## ఘనంగా బుడ్డా వెంగల్ రెడ్డి 185 జయంతి వేడుకలు

### అపరదాన కర్ణుడు బుడ్డా వెంగల్ రెడ్డి

### రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




అపర దాన కర్ణుడు బుడ్డావెంగల్ రెడ్డి 185 వ జయంతిని పురస్కరించుకొని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్రఅధ్యక్షుడు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి బుధవారం బిఎస్ఎన్ఎల్ కార్యాల యం సమీపంలో ఆయన చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1866 వ సంవత్సరంలో రాయలసీమలో కరువు సంభవిం చినప్పుడు తన ఆస్తినంతా వెచ్చించి ప్రజలను కాపాడిన మహానుభావుడు బుడ్డా వెంగళరెడ్డి అన్నారు.ఆ కాలంలోనే ఒక పూటకు ఎనిమిది వేల మందికి తక్కువ కాకుండా తిండి పెట్టి ఆకలి తీర్చిన దాన కర్ణుడు అన్నారు. బుడ్డా వెంగళరెడ్డి ఉయ్యాల వాడలో పాఠశాలలు నిర్మించి శివరామశా అనే పండితుని కుటుంబాన్ని పోషిస్తూ విద్యాదానం చేశారని తెలిపారు. బుడ్డా వెంగళరెడ్డి 1-1-1840 సంవత్సరంలో పుట్టి 1900సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ ఆయన మరణించారు. బుడ్డా వెంగల్ రెడ్డి డిసెంబర్ 31వ తేదీ వర్ధంతి వేడుకలు, జనవరి ఒకటో తేదీ జయంతి వేడుకలు జరుపు కోవడం చాలా సంతోష తగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్ర%అ%మంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ,గంగిరెడ్డి,శివారెడ్డి,వాసుదేవరెడ్డి, చంద్రమౌ ళి, కనక, రామిరెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా సందడిగా మారిన టిడిపి కార్యాలయం

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తుంగభ ద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కి, వేంపల్లె మండల పరిశీలకుడు టీడీపీ సీనియర్ నేత రఘునాథరెడ్డి కి,పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డికి తెలుగు దేశం పార్టీ కూటమి నాయకులు, కార్య కర్తలు, జలవనరుల శాఖ అధికారులు టిడిపికార్యాలయం చేరుకుని వారికి పూల మొక్కలు, పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్టు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు సా రెడ్డి గంగాధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి లు తుంగభద్రా హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డికి డైరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో నియోజవర్గ ప్రజలు బాగుండాలి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి





ప్రజాభూమి పోరుమామిళ్ల:

నూతన సంవత్సరం 2025 ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డికి నియోజవర్గ ప్రజలు కార్యకర్తలు అభిమానులు నాయకులు పూలమాలలతో శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, నియోజవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి ప్రజలకు కార్యకర్తలకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనసేన పార్టీ బలోపేతానికి ఐక్యతతో కృషి చేయాలి

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవి శంకర్

ప్రజాభూమి, వేంపల్లె





జనసేన పార్టీ బలోపేతానికి ఐక్యతతో కృషి చేయాలని జనసేన పార్టీ పులివెందుల నియోజక వర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం కడప నగరంలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులును కలిశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని చెప్పారు. పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ కలిసి ఆయన బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీకి మంచి జరగాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ అధినాయ కులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు 2025 నూతన సంవత్సరం మరియు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు నాగేంద్ర, నాగ మల్లికార్జున, అజయ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### - కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



2025 నూతన సంవత్సర వేడుకలు వేంపల్లె లో ఘనంగా నిర్వహించారు. కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి ని కలిసి పలువురు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. వేంపల్లె లోని జయరామిరెడ్డి స్వగృహంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఆయనకు శాలువాలతో, పూల దండలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సింగారెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆశలతో, కొత్త లక్ష్యాలతో , ఆత్మ విశ్వాసంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో బొగ్గుల భాస్కర్ రెడ్డి, యోగానందరెడ్డి, శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, ఆకుల సురేష్ , కమటం హరికుమార్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేష్, బండి శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్, తులసి, గంగరాజు, రమేష్, జయరామ్, రాజు, రవి, సునీల్, మహేష్, హరి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించేలా చొరవ చూపాలి

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఎస్.టి.యు వినతి

ప్రజాభూమి, పులివెందుల




ఉపాధ్యాయులకు చెల్లించవలసిన డి.ఎ, సరెండర్ లీవ్, పిఎఫ్, ఏపీజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిల చెల్లింపుకు చొరవచూపి చెల్లించేలా చూడాలని ఎస్.టి.యు సంఘ నాయకులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్య లను ఆయనకు వివరించారు డి.ఎ,అరియర్ బిల్లులు చేసుకునే అవకాశం సి ఎఫ్ ఎం ఎస్ లాగిన్ లో కల్పించడం లేదని, వెంటనే డి ఏ అరియర్ బిల్లులు క్లైమ్ చేసుకునే అవకాశం కల్పించే లా చూడాలని ఆయనను కోరారు. అలాగే ఫిబ్రవరి నెలలో గ్రూప్-2 పరీక్ష, మార్చి 26,27న డిప్యూటీ ఈవో పరీక్ష నిర్వహిస్తున్నందున అభ్యర్థులు ప్రిపేర్ కావడానికి తగినంత సమయం దొరకనందున డిప్యూటీ ఈవో పరీక్షను మే నెలలో నిర్వహించాల ని, డిప్యూటీ ఈవో ప్రిలిమినరీ పరీక్ష ఆన్లైన్ ద్వారా నిర్వహించేటప్పుడు మధ్యలో షట్ డౌన్ కావడం వల్ల అభ్యర్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తక్కువ మంది అభ్యర్థులు ఉన్నందున పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహించేలా చూడాలని ఎస్ టి యు నాయకులు ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు . ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల భారం ఎక్కువగా ఉన్నందున తగ్గించుటకు చొరవ చూడాలని, అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ పదోన్నతులు కల్పించుటకు వీలుగా జీవో 223 ను రద్దు చేయించి జేఎల్ పదోన్నతులు కల్పించాలని కోరారు అలాగే 1998,2008 డీఎస్సీ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరడం జరిగిందన్నారు. అనంతరం ఎస్.టి.యు డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి సుధాకర్ రెడ్డి, ఎస్. దాదా పీర్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఏవి సుధాకర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, శివారెడ్డి జిల్లా బాధ్యులు కె.వి భాస్కర్ రెడ్డి, ఏ. మునిబాబు,. శంకర్ నాయక్,వనమాల సురేష్ మహేశ్వరరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి,నాగరంగేశ్వర రెడ్డి,విజయ వర్ధన్ రెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో మెలగాలి

### బద్వేల్ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:





2025 కొత్త సంవత్సరంలో బద్వేల్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని బద్వే వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నలేరు విశ్వనాథరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 సంవత్సరం కన్నా కొత్త సంవత్సరంలో రైతులు ప్రజలు వ్యాపారవేత్తలు అన్ని వర్గాల వారు బాగుండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సకాలంలో వర్షాలు పడి రైతులు ప్రజలు బాగుండాలని దేవుని ప్రార్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని త్వరలోనే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలు సుఖశాంతులతో ఉండే రోజులు దగ్గరగా దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. నియోజవర్గ ప్రజలు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా నిలుస్తానని ధైర్యంగా ఉండాలని వచ్చేవి మంచి రోజులని తెలియజేశారు. ముందుగా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున హరాశంగా పూలమాలలు గజ మాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికార యంత్రాంగం

ప్రజాభూమి, పులివెందుల





నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో అధికార యంత్రాంగం పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య, తహశీల్దార్ నజీర్ అహ్మద్, సింహాద్రిపురం తహశీల్దార్ జీవి నాగేశ్వరరావు, వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి,ఎస్సైలు నాయక్, రంగ నాథ్, పులివెందుల రూరల్ ఎస్సై నారాయణ, హౌసింగ్ పిడి రాజేంద్రప్రసాద్, పులివెందుల ఇరి గేషన్ ఈ ఈ రాజశేఖర్, డి ఈ ఈ సి . చంద్రశేఖర్, పులివెందుల ఎస్సీ హాస్టల్స్ ఏ ఎస్ డబ్ల్యూ పి. రామాంజనేయులు, హెచ్ డబ్ల్యు ఓ బి. లక్ష్మీ శైలజ, పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ డిటి సి. సుధీర్, ఉపాధ్యాయులు, అంగడి నాగేంద్ర, సాంబశివారెడ్డి, కె.వి నాగిరెడ్డి, బి. నాయుడు, టి ఎన్ యు ఎస్ నాయకులు, గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ స్టేట్ సెక్రటరీ ఎం.రమేష్, కడప డీఎంహెచ్వో అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. పాల్గొని పూల బొకేలు, పూల మొక్కలు అందజేసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత రోజులను వదిలేసి, ఈరోజు నుండి ప్రజలకు సేవలు అందించాలన్నారు.

## వైభవంగా సాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక శివాలయం సమీపంలో ఉన్న శ్రీకృష్ణాలయంలో, వైఎంఆర్ కాలనీలోని శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో, పాత మార్కెట్ లోని లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మహాలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మూలవిరాట్టులతో పాటు గోదాదేవి, రంగనాథ స్వామి అలంకరణ నిర్వహించి, ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, పూజలు, తిరుప్పావై కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఎంపీజే ఆంధ్రప్రదేశ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక రాజీవ్ గాంధీ నేషనల్ పార్కులో వెల్ఫేర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేఎం అబ్దు సుభాన్ ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి ఎండి అయూబ్ ఖాన్ పొద్దుటూరు మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ కే, శ్రీనివాసరావు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో దేశంలో, రాష్ట్రంలో పౌరుల స్వేచ్ఛ మరియు హక్కులను ప్రభుత్వం కాలరాయకుండా ఉండాలని, పసి పిల్లలపై, మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు పరచాలని, సంక్షేమ పథకాలు పేదవారికి అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో శాంతి, మత సామరస్యాన్ని దెబ్బతీసే శక్తులకు వ్యతిరేకంగా గళమెత్తుతూ, పీడితులకు అండగా ఉండి న్యాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, కార్యదర్శి మహ్మద్ రఫీ, సభ్యులు, సయ్యద్, సత్తార్, మహబూబ్ బాషా, చంద్ర పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థికి టైక్వాండో నందు బ్లాక్ బెల్ట్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా ఇస్తున్న టైక్వాండో శిక్షణలో భాగంగా శిక్షణ పొందుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు టైక్వాండో నందు బ్లాక్ బెల్ట్ మరియు బ్రాంజ్ మెడల్ గోల్డ్ మెడల్ సాధించారు. కోల్కత్తా నందు జరిగిన 8 ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ నందు ఎస్ వి అకాడమీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అందులో జీవన అనే రెండవ తరగతి చదువుతున్న అమ్మాయి గోల్డ్ మెడల్ సాధించగా, భరద్వాజ్ అనే మూడవ తరగతి చదువుతున్న అబ్బాయి బ్రాంజ్ మెడల్, శివశంకర్ అనే నాలుగో తరగతి చదువుతున్న అబ్బాయి బ్రాంజ్ మెడల్, హరీశ్వర్ రెడ్డి అనే ఏడవ తరగతి చదువుతున్న అబ్బాయి సిల్వర్ మెడల్, సంతోష్ అనే ఆరవ తరగతి చదువుతున్న అబ్బాయి బ్రాంజ్ మెడల్, అలాగే వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు చదువుతున్న సయ్యద్ అస్లాం బ్లాక్ బెల్ట్ సాధించారు. ఎస్ వి తైక్వాండో అకాడమీ శ్రీనివాసులు మాస్టర్ వీరికి ట్రైనింగ్ అందించారు. వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఈ శిక్షణ కార్యక్రమంలో వీళ్ళు శిక్షణ పొంది ఈ మెడల్స్ సాధించినందుకు కళాశాల కరస్పాండెంట్ హరినారాయణకి అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా బుధవారం స్థానిక దొరసానిపల్లెలోని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో నియోజకవర్గ వ్యాప్త వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారిలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాజుపాలెం మండలం నుండి మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, జీరెడ్డి గోవర్ధన్ రెడ్డి దంపతులు, ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి దంపతులు, ఎంపిపి శేఖర్ యాదవ్ దంపతులు, వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారు ముని రెడ్డి, సి. ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు వున్నారు. వారంతా ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# పట్టణ బిజెపి అధ్యక్షురాలుగా అంజలి రమేష్ రెడ్డి

## -సంబరాలు చేసుకున్న కార్యకర్తలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ బిజెపి అధ్యక్షురాలుగా 11వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డిని పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో హిందూపురం పట్టణ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అంజలి రమేష్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షురాలిగా ఎంపిక చేసిన బిజెపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఆర్ఓ మేడికుర్తి హరి,పట్టణ ఆర్ఓ శివప్ప,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పార్థసారథి, పార్లమెంట్ సంయోజక్ రమణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్, మాజీ పట్టణ అధ్యక్షులు కరణం నగేష్, రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి,శ్రీనివాసులు, అశోక్,రవి,అర్జున్ నాయక్, ఫక్రుద్దీన్,చౌడప్ప, నాగేంద్ర, యర్రమంచి మారుతి, ప్రదీప్, రవి, రమేష్, మంజు, పాపన్న, శివప్ప, శంకరమ్మ లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నారాయణస్వామి జన్మదిన వేడుకలు చోళ సముద్రం చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, నందిని తదితరులు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కన్వీనర్ నారా యణస్వామి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా 150 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు లీలావతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పన్న, శ్రీనివాసులు, నరసింహమూర్తి, మోహన్, మూర్తి లతో పాటు అధిక సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

## -పాంచజన్య లో ఘనంగా కిండర్ గార్డెన్ డే




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ డిఎస్ నందకుమార్ పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో నర్సరీ విద్యార్థులతో కిండర్ గార్టెన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలు, యోగా తదితర అంశాలపై కూడా అవగాహన కల్పిస్తూ తీర్చిదిద్దుతున్నామన్నారు. నేటి సమాజంలో మనుగడకు అవసరమయ్యే రీతిలో విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల నడవడిక పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని ముందుకెళ్లాలన్నారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. తద్వారా ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు కీర్తి ప్రతిష్టలు కూడా ఒనగూరుతాయని తెలిపారు. అనంతరం ఎల్.కే.జీ, యూకేజీ చిన్నారులు ప్రదర్శించిన సందేశాత్మక నృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతకుముందు యాజమాన్యం విద్యార్థుల నడుమ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్లు స్మిత, నందిత, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, అబ్దుల్ రజాక్ తదితరు ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో ఘనంగా వేడుకలు!

ప్రజాభూమి, హిందూపురం

నూతన సంవత్సర వేడుకలు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ శాశ్వత గౌరవ అధ్యక్షులు లేపాక్షి రాంప్రసాద్ మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్ల నాటి కల అయిన స్థానిక పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కూడా నూతన సంవత్సరలో కలసికట్టుగా నెరవేర్చుకుందామని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ కమిటీ ఈ విషయంలో చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమని.... అందుకు పాత్రి కేయులు ఐక్యమత్యంతో మెలగాలన్నారు. సమాజ అభివృద్ధి కోసం.... ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాత్రికేయులు తమ వంతుగా సహకారం అందిస్తుండగా..... పాత్రికేయుల సమస్యలపై కూడా యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వం ద్వారా సాధించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి పాత్రికేయులందరూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.



# ఉరవకొండకి తాగునీటి సమస్యను తీర్చే కార్యక్రమానికి భూమి పూజ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాభూమి , అనంతపురం (ఉరవకొండ)





ఉరవకొండ పట్టణానికి మరో 30 సంవత్సరాలు తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు మరిన్ని ప్రణాళికలు చేపడుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండ పట్టణంలోని గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ (డిఈఈ) వారి కార్యాలయంలో బుధవారం జలజీవన్ మిషన్ కింద 21 కోట్ల 54 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయంతో ఉరవకొండ మండలంలో 27 గ్రామాలకు త్రాగునీటి సరఫరా సదుపాయాన్ని 100 % ఎఫ్.హెచ్.టి.సీలు మరియు 55 ఎల్పిసిడితో ఏర్పాటు చేసే కార్యక్రమానికి మంత్రి పయ్యావుల కేశవ్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం తొలిరోజును ఒక మంచి కార్యక్రమంతో ప్రారంభించుకున్నామన్నారు. ఉరవకొండ పట్టణానికి తాగునీటి సమస్యను తీర్చే కార్యక్రమానికి ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. పీఏబీఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండకు నీటిని తీసుకొస్తున్నామని, అందుకు సంబంధించిన పైప్ లైన్ సిద్ధమైందని, ఇప్పుడు ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి నీటిని తీసుకొస్తున్నామన్నారు. దీంతో సమస్య చాలా వరకు తీరుతుందని, ఇక్కడితో ఆగకుండా ఉరవకొండ పట్టణానికి మరో 30 సంవత్సరాలు నీటి సమస్య రాకుండా ఉండేందుకు మరిన్ని ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గానికి కూలిగానే పనిచేస్తామని, ఎక్కడున్నా తన మనస్సు ఉరవకొండ చుట్టే తిరుగుతూ ఉంటుందని, ఆలోచనలు ఉరవకొండ శ్రేయస్సు కోరుతూనే ఉంటాయన్నారు. ఇక్కడున్న మహిళలు, యువకులు, రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తాగు, సాగునీటి కోసం ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఉన్న టెండర్ కు ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుమతి తీసుకొని ఉరవకొండ పట్టణానికి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిధులు కేటాయించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఎవరు పనిచేసే నాయకుడు, ఎవరు ప్రచారం చేసుకునే నాయకులు అని ప్రజలే గుర్తిస్తారని, ఇప్పటికే అది గుర్తించారని, గత ఎన్నికల్లో తమ కూటమి ప్రభుత్వానికి బ్రహ్మాండమైన గెలుపుని ఇచ్చారంటే పనిచేసే వారికి కూలీ ఇచ్చారని తాను నమ్ముతున్నానన్నారు. మళ్లీ మరింతగా పని చేసి ఉరవకొండ ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. తాగునీటి సమస్య ఒక్క రోజుతో తిరేది కాదని, ఐదు సంవత్సరాలపాటు నిర్లక్ష్యం చేశారని, ఇప్పటికే నింబగల్లు నుంచి ఇస్తున్న నీరుని తాము వచ్చిన తర్వాత మరింత మెరుగుపరిచామని, అయినా ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఏది ఏమైనా ఉరవకొండ పట్టణం తాగునీటి సమస్య, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తాగునీటి సమస్య రాకుండా ఒక వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్ట్ ను తయారు చేస్తున్నామన్నారు. ఇప్పుడు తాత్కాలికంగా వెంటనే సమస్య ఉన్న ఉరవకొండ పట్టణానికి, హావళిగి, వజ్రకరూరు, లాంటి ప్రధానమైన గ్రామాలకు వెంటనే సరఫరా చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలకు ఆయుష్షు, ఆరోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఉరవకొండ ఆర్డబ్ల్యుఎస్ డిఈ షఫీన్, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ రవి ప్రసాద్, పీఆర్ డిఈ మహమ్మద్ రసూల్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ఐజయ్య, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయానికి పర్యాటకుల తాకిడి: ముందస్తు ఏర్పాట్లతో పర్యాటకుల హర్షం

## వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చిన చైర్మన్
## ఆలయ అభివృద్ధికి నిరంతర కృషి
## చైర్మన్ కరణం రామానందన్

ప్రజా భూమి, లేపాక్షి






నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు కనీ వినీ ఎరుగని రీతిలో ఒక్కసారిగా లేపాక్షి కి తరలి రావడంతో వీరభద్రాలయం కీటకిటలాడింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోళ సముద్రం కరణం రమానందన్ ముందస్తు ఏర్పాట్లను చేయడంతో పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి లేపాక్షి వీరభద్రాలయానికి పర్యాటకులు, భక్తులు తరలివచ్చారు. గతంలో ఈ ఎన్నడూ లేని విధంగా భక్తులు తరలివస్తారని ముందుగానే గుర్తించిన చైర్మన్ రమానందన్ పర్యాటకులు ఎలాంటి సమస్యలు ఎదుర్కోకుండా ముందస్తు జాగ్రత్తలను చేపట్టారు. అందులో భాగంగా అధిక సంఖ్యలో వాలంటీర్లను ఆలయంలో ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు ఆలయంలో వీరభద్ర స్వామి, దుర్గాదేవి, పాపనాశశ్వర స్వామి, రఘునాథ స్వాములకు ఆలయ అర్చకులు అభిషేకార్చనలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చైర్మన్ రమానందన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో అప్పటికే వంద లాది మంది పర్యాటకులు, భక్తులు ఆలయాన్ని చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని చేరుకున్నారు. ఆలయ వాలంటీర్లు పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. చైర్మన్ రమానందన్ పర్యాటకుల సౌకర్యాలను, భద్రతను దగ్గర ఉండి సమీక్షించారు. స్వామి వార్ల దర్శనానికి భక్తులకు రెండు గంటల కాలం పట్టినట్లు పర్యాటకులు పేర్కొన్నారు. అయినా తమకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని పర్యాటకులు పేర్కొనడం గమనార్హం. ఉదయం 11 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ రమానందన్ ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గతంలో ఏ సంవత్సరము కూడా ఇంత భారీ ఎత్తున భక్తులు ఆలయానికి రావడం తాము చూడలేదని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కరణం రమానందన్ పర్యాటకుల ను ఆకర్షించడానికి పలు కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో లేపాక్షి ఆలయ ప్రాశస్త్యం నలు దిశలా వ్యాపించింది. ఆ కారణంగానే ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో వీరభద్రాలయాన్ని సందర్శించినట్టు పలువురు పేర్కొంటు న్నారు. అదేవిధంగా ఎస్సై నరేంద్ర తన సిబ్బందితో పర్యాట కులకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ క్యాంపులో పలువురు భక్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

# ఎవరి ప్రయోజనాల కోసం గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్...

## 4 దశాబ్దాలుగా హంద్రీనీవా అస్తవ్యస్తం
## -రాయలసీమ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలి
## -విలేకరుల సమావేశంలో జలసాధన సమితి నేతల

ప్రజాభూమి, హిందూపురంటౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అట్టహాసంగా ప్రకటించిన గోదావరి- బనకచర్ల లింకు ప్రాజెక్టు ఎవరి ప్రయోజనాల కోసం తెరపైకి తెచ్చారో రాయలసీమ ప్రజలకు వివరించాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జలసాధన సమితి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ విషయాలపై వివరించారు. ఈ సందర్భంగా జలసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చైతన్య గంగిరెడ్డి, నాయకులు, ఓ పి డి ఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ, చంద్రబాబు అట్టహాసంగా ప్రకటించిన గోదావరి- బనకచర్ల లింకు ప్రాజెక్టు అస్పష్టంగా, గందరగోళంగా ఉందన్నారు. రూ.80 వేల కోట్లతో పిపిపి పద్ధతిలో మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామంటూ బాబు చేసిన ప్రకటనను వారు ప్రస్తావించారు. పిపిపి పద్ధతిలో సాగునీటి ప్రాజెక్టు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఎవరు వసూలు చేసుకుంటారు, ఎవరి నుండి వసూలు చేస్తారు, నీటిఛార్జీలు పెడతారా అంటూ ప్రశ్నించారు. రాయలసీమకు నీటిని తీసుకుపోవడానికి అన్ని పార్టీలు అంగీకరించిన పోతిరెడ్డి పాడు వంటి ప్రాజెక్టు తో పాటు నాలుగు దశాబ్దాల కిందట ప్రారంభించిన హంద్రీనీవా ప్రాజెక్టును నేటికీ పూర్తి చేయలేదన్నారు. పాలకులు మారుతున్నారు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ హంద్రీనీవా ప్రాజెక్టు నేటికీ అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం శ్రీశైలం డ్యాం నుంచి 127 టీఎంసీ వరద నీళ్లు సముద్రం పాలవుతున్నాయన్నారు. కేవలం 40 టిఎంసిల నీటి కోసం రూ. 80 వేల కోట్లు వెచ్చించి, ప్రాజెక్టులు తెరపైకి తీసుకురావడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు. ఒక్క హంద్రీనీవా కాకుండా రాయలసీమలో అన్ని ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఆదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక జీఓను తీసుకొని వచ్చి శ్రీశైలం ప్రాజెక్టు ను 854 అడుగుల నుంచి 834 అడుగులకు తగ్గించారని, దీనివల్ల రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులపై ప్రభావం పడిందన్నారు. ప్రాజెక్టును రూపొందించిన సమయంలో 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రారంభించారని తెలిపారు. అయితే నేటికీ 15 క్యూసెక్కుల నీటి సామర్థ్యమే ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 1.05 లక్షల కోట్లు ఖర్చు చేశారని, అయితే ఇందులో రాయలసీమకు వెచ్చించి ఖర్చు చేసింది కేవలం రూ.15 వేల కోట్లు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 45 శాతం భూభాగం ఉన్న ప్రాంతం రాయలసీమ అన్నారు. 55 శాతం భూభాగం ఉన్న సర్కారు జిల్లాలకు రూ.90 వేల కోట్లు ఖర్చు చేశారని, సర్కారు జిల్లాల్లో గోదావరి నది జలాలు పుష్కలంగా ప్రవహిస్తున్న ఆ ప్రాంతంలో ఇంత ఖర్చు చేయాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. ప్రస్తుతం గొల్లపల్లి రిజర్వాయర్ లో పూర్తిస్థాయిలో నీళ్లు ఉన్నాయని, అయితే మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా చెరువులకు నీళ్లు మళ్లించాలంటే కాలువలను శుభ్రం చేసి, చిన్న చిన్న మరమ్మత్తులను పూర్తి చేయడానికి రూ. 1.50 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందించినప్పటికీ నిధులు విడుదల చేయలేదన్నారు. ఈ ప్రాంతంలో హిందూపురం శాసనసభ్యులుగా ఉన్న బాలకృష్ణ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి, పెనుకొండ నియోజకవర్గానికి మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఇక మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు ఉన్నారని, ఈ ముగ్గురు ఈ విషయంపై ఒక్కసారి కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా మూడు నియోజకవర్గాల శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హంద్రీనీవా కాలువలో పూడికతీత పనులను పూర్తి చేయించి, చెరువులకు నీళ్లు మళ్లించాలన్నారు. దీంతోపాటు 2009 లో వరదలు వచ్చిన సమయంలో శ్రీశైలం ప్రాజెక్టుకు గొయ్యిపడిందని. ఇది మరమ్మత్తు చేయాలంటే రూ. 10 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు వేశారని చెప్పారు. అయితే 16 సంవత్సరాలు అవుతున్న రూ. 10 కోట్లు విధులను ఈ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. వాటన్నింటిని వదిలేసి ఇంత భారీ ఖర్చుతో ఈ ప్రాజెక్టును హడావుడిగా తెరమీదకు ఎందుకు తెస్తున్నారన్నారు. 2012లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో 371జె 118 వ రాజ్యాంగ సవరణ చేసి రాయలసీమతో పాటు తెలంగాణకు ఆనుకుని ఉన్న కళ్యాణ కర్ణాటక జిల్లాలకు అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారని తెలిపారు. అయితే కర్ణాటక రాష్ట్రం అభివృద్ధి మండలి ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చేసుకున్నారని, ఆంధ్రప్రదేశ్ లో ఈ విషయంపై ఏ ఒక్కరు కూడా చర్చించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శాసనసభలో రాయలసీమ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. దీంతోపాటు విభజన చట్టంలో వెనకబడిన జిల్లాల అభివృద్ధికి కేటాయించిన నిధులను తీసుకొని వచ్చి రాయలసీమ జిల్లాలను అభివృద్ధి చేయాలన్నారు. లేనిపక్షంలో జలసాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ వ్యాప్తంగా ప్రజా జాతను ఏర్పాటు చేసి సమస్యలను రైతులకు వివరించి, కనీస మద్దతు ధర కోసం పంజాబ్ రైతులు ఏ విధంగా ఉద్యమిస్తున్నారో వారి ఉద్యమ స్ఫూర్తితో రాయలసీమ వ్యాప్తంగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే వరకు, రాయలసీమ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసే వరకు రైతులను, విద్యార్థులను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ గంగిరెడ్డి, జలసాధన సమితి నాయకులు జమీల్, అమానుల్లా, ఉమర్ షారుఖ్ ఖాన్, శ్రీరాములు, ఆదినారాయణ, పరిగి నవీన్, తిప్పేస్వామి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677